
ధర్మారం : నిమజ్జనానికి తరలుతున్న భారీ గణనాథుడు


సుల్తానాబాద్ రూరల్ : శోభాయాత్రలో పాల్గొన్న భక్తులు


సుల్తానాబాద్ రూరల్ : నిమజ్జన యాత్రలో పాల్గొన్న భక్తులు

# వినాయకా.. సెలవికా..

- గణనాథులకు ఘనంగా వీడ్కోలు పలికిన అశేష భక్తజనం..
- పూజలు చేసిన ఎమ్మెల్యేలు విజయరమణారావు, మక్కాన్ సింగ్
- వైభవంగా నిమజ్జనోత్సవం


కోల్‌సిటీ :జన సంద్రంగా మారిన గోదావరిఖని ప్రధాన చౌరస్తా


కోల్‌సిటీ : డ్యాన్స్ చేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్ సింగ్

పెద్దపల్లి కమాన్/పెద్దపల్లి రూరల్/ సుల్తానాబాద్ రూరల్/ఓదెల/ కాల్వశ్రీరాంపూర్/ జూలపల్లి/ధర్మారం సెప్టెంబర్ 16 : నవరాత్రులు విశేష పూజలందుకున్న విఘ్నేశ్వరుడికి భక్తులు సోమవారం ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లాలో వాడవాడలా ప్రతిష్ఠించిన గణనాథులను ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు మహిళలు, యువతుల కోలాట నృత్యాలు.. చిన్నారుల సందడి, యువకుల డ్యాన్స్‌లతో హోరెత్తించారు. పెద్దపల్లి పట్టణంలో ఎల్లమ్మ-గుండమ్మ చెరువు (మినీ ట్యాంకు బండ్) వద్ద ఎమ్మెల్యే సీహెచ్ విజయరమణారావు, మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ మమతారెడ్డి విఘ్నేశ్వరుడికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీ క్రేన్ సహాయంతో మినీ ట్యాంక్ బండ్‌లో గణనాథులను గంగమ్మ ఒడిలోకి చేర్చారు. ఇక్కడ 150 విగ్రహాలు, బంధంపల్లి చెరువులో 30 విగ్రహాలు, రంగంపల్లి చెరువులో 20 విగ్రహాలు నిమజ్జనం చేసినట్లు అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్, కౌన్సిలర్లు ఉన్నారు. నిమజ్జన ప్రదేశాల్లో పెద్దపల్లి ఏసీపీ చేతన, ఏసీపీ గజ్జి కృష్ణ, సీఐలు, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు బందోబస్తు నిర్వహించారు. ఓదెల మల్లికార్జునస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని నాంసానిపల్లి చెరువులో నిమజ్జనం చేశారు. వేదపం డితులు దూపం వీరభద్రయ్య, భవానిప్రసాద్, పంచాక్షరి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చెరువులో నిమజ్జ నం చేశారు. జూనియర్ అసిస్టెంట్ ముద్ద సాని కుమార స్వామి, మహదేవుని భూమయ్య, శ్రీనివాస్, సుధీర్, మల్లేశ్, రమేశ్, రవి, రాంచంద్రం పాల్గొన్నారు. సుల్తానాబాద్ మండలంలోని అన్ని గ్రామాల్లో గణేశ్ విగ్రహాలను నిమజ్జనం చేశారు. పెద్దపల్లి మండలంలో నెల కొల్పిన గణనాథులను సోమవారం స్థానిక చెరువులు, కుంటల్లో నిమజ్జనం చేశారు. సీఐ ప్రవీణ్‌కుమార్ పర్యవేక్షణలో పెద్దపల్లి, బసంత్‌నగర్ ఎస్ఐలు లక్ష్మణ్ రావు, స్వామి బందోబస్తు చేపట్టారు. జూలపల్లి మండలంలోని వినాయక విగ్రహాలను స్థానిక వాగులు, కుంటలు, చెరువులు, రాయపట్నం వద్ద గోదావరిలో నిమజ్జనం చేశారు. ఎస్ఐ శ్రీధర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. కాల్వశ్రీ రాంపూర్ మండలంలో గణేశ్ నిమజ్జన వేడుకలు ఘనం గా జరిగాయి. ఆయా గ్రామాల్లో జరిగిన ఈ వేడుకల్లో మాజీ ఎంపీపీలు గోపగాని సారయ్యగౌడ్, నూనేటి సంప త్, మాజీ జడ్పీటీసీలు వంగళ తిరుపతిరెడ్డి, లంక సద య్య, యువజన సంఘాలు, కుల సంఘాల నాయకు లు పాల్గొన్నారు. ఎస్సై వెంకటేశ్ బందోబస్తు నిర్వహించారు. ధర్మారం మండలంలోని వినాయక విగ్రహాలను శోభాయాత్రగా నిమజ్జనానికి తరలించారు. గణేష్ నగర్ వీధిలో ఏర్పాటు చేసిన భారీ గణనాథుడిని రాయపట్నం గోదావరికి తరలించారు. బ్రిలియంట్ మోడల్ హైస్కూల్ వినాయకుడిని చైర్మన్ సిరిపురం సత్యనారాయణ ఆధ్వర్యంలో నిమజ్జనానికి తీసుకెళ్లారు. మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో గణనాథుల వాహనాలకు స్వాగతం పలికారు.



## ముగిసిన గణేశ్ నవరాత్రి ఉత్సవాలు..

మంథని/కోల్‌సిటీ/ఫర్టిలైజర్‌సిటీ/ మంథని రూరల్/ రామగిరి/ కమాన్‌పూర్/ ముత్తారం/ సెప్టెంబర్ 16: గోదావరిఖనిలో దాదాపు 600 వరకు వినాయక మండపాల నుంచి గణనాథులను నిమజ్జనానికి తరలించారు. ఆయా మండపాల్లో ముందుగా గణపతి పూజా సామగ్రి, లడ్డు, వస్త్రాలను వేలం వేశారు. అనంతరం ప్రత్యేకంగా అలంకరించిన వాహనాల్లో ఉత్సవ మూర్తులను శోభాయాత్రగా తరలించారు. యువతీ యువకులు, చిన్నారులు నృత్యాలు చేస్తూ వినాయకులను సాగనంపారు. శివ పార్వతుల వేషధారణలతో పలువురు ఆకట్టుకున్నారు. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో స్వాగత వేదిక వద్ద వీహెచ్‌పీ నాయకులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులతోపాటు ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ సీహెచ్ శ్రీకాంత్ స్వాగతం పలికారు. కొబ్బరికాయలు కొట్టి వీడ్కోలు పలికారు. చౌరస్తాలో నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ముందస్తుగా హెల్త్ మేళా నిర్వహించారు. మంథని పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో సాయంత్రం నుంచి తెల్లవారు జాము వరకు జోరుగా కొనసాగాయి. నిమజ్జనం సందర్భంగా స్థానిక గోదావరి తీరం వద్ద మున్సిపల్, పోలీస్, రెవెన్యూ శాఖల అధికా రులు ఏర్పాట్లను పర్యవేక్షించారు. మంథని పట్టణంలోని రావుల చెరువుకట్టలోని విశ్వబ్రాహ్మణులు వినూత్నంగా ఊరేగించారు. రామమం దిరం ఆలయం ఆకృతిలో ట్రాక్టర్‌పై రథాన్ని ప్రత్యేకంగా తయారు చేశారు. విశ్వబ్రాహ్మణులు నృత్యాలు చేస్తూ నిమజ్జనానికి తరలించారు.

**ఏర్పాట్ల పరిశీలన..**

స్థానిక గోదావరి వద్ద నిమజ్జన ఏర్పాట్లను మున్సిపల్ చైర్ పర్సన్ పెంట్రి రమా సురేశ్ రెడ్డి పరిశీలించారు. ఇక్కడ ఎస్ఐ రమేశ్, కమిషనర్ మల్లికార్జున స్వామి, కౌన్సిలర్ చొప్పకట్ల హన్మంతు, నాయకులు కొట్టె రమేశ్, పాపారావు పాల్గొన్నారు.

**గణపతి లడ్డుకూకు రూ.45వేలు**

రామగిరి మండలం కల్వచర్లలోని గోకుల్ నగర్‌లో యాదవ సంఘం గణపతి మండపంలో లడ్డూను వేలం వేయగా బనుక అంజయ్య యాదవ్ రూ.45,116 లకు దక్కించుకున్నాడు. ఈమేరకు కమిటీ సభ్యులు స్వామివారి ప్రసాదాన్ని అంజ య్య కుటుంబ సభ్యులకు అందజేశారు. అనంతరం స్వామివారి విగ్రహాన్ని ఊరేగింపుగా నిమజ్జనానికి తరలించారు. మండలంలోని అన్ని గ్రామాల్లో గణనాథుని నిమజ్జనోత్సవం ఘనంగా నిర్వహించారు. కమాన్‌పూర్ ఎక్స్‌రోడ్డు వద్ద వీహెచ్‌పీ ఆధ్వర్యంలో స్వాగ త తోరణం ఏర్పాటు చేశారు. మం డలంలోని గణపతి విగ్రహాలే గాకుండా రామగిరి, పెద్దపల్లిలోని గణపతి విగ్రహాల ను గుండారం రిజర్వాయర్‌కు తీసుకవచ్చి నిమజ్జనం చేశారు. ఎస్సై కొట్టె ప్రసాద్ ఆధ్వర్యంలో బందోబస్తు చేపట్టారు. ఓడేడ్ పరిధి వెంకటేశ్వర్ల పల్లిలో గణనాథునికి బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోతి పెద్ది కిషన్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ మహేందర్, శ్రీనివాస్, సారయ్య, రవీందర్ అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. వినాయకులను నిమజ్జనం చేసేందుకు ఏర్పాటు చేసిన ప్రదేశాలను మంథని సీఐ రాజు, ముత్తారం ఎస్సై గోపతి నరేశ్ కలిసి సందర్శించారు. అడవి శ్రీరాంపూర్, ముత్తారం, పారుపల్లి మానేరు పరివాహక ప్రాంతాలతో పాటు చెరువులను పరిశీలించారు.


ఫర్టిలైజర్ సిటీ : ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న సీపీ శ్రీనివాస్


శివపార్వతుల వేషధారణలో చిన్నారులు



వినాయకుడిని తీసుకెళ్తున్న దంపతులు, సైకిల్ పై వినాయకుడిని తరలిస్తున్న చిన్నారులు


జూలపల్లి : శోభాయాత్రలో చిన్నారుల కేరింతలు


పెద్దపల్లి కమాన్ : వినాయకుడిని నిమజ్జనం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్


ఓదెల : మల్లికార్జున స్వామి ఆలయంలో వినాయకుడిని తరలిస్తున్న భక్తులు


పెద్దపల్లి రూరల్ : శోభాయాత్రలో కోలాటమాడుతున్న మహిళలు

# 'ఖని'లో ఫ్లెక్సీల వివాదం


ఖని చౌరస్తాలో ఎన్సీపీ ఫ్లెక్సీ


ఖని చౌరస్తాలో కాంగ్రెస్ ఫ్లెక్సీ

- ప్రేక్షక పాత్రలో బల్దియా, పోలీస్ అధికారులు
- అనుమతి ఒకరిది..'షో' మరొకరిది

కోల్‌సిటీ, సెప్టెంబర్ 16 : అనుమతి ఎవరు తీసుకున్నా.. అడ్డా మాత్రం మాదే అన్నట్లుగా కొందరి తీరు సాగుతున్నది. సంఘటన వివరాలిలా ఉన్నాయి. గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ఎన్సీపీ తరపున హోర్డింగ్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ఈనెల 10 నుంచి 17వ తేదీ వరకు అనుమతుల కోసం మంచిర్యాలకు చెందిన ఏజెన్సీకి మొత్తం రూ.8వేలు చెల్లించారు. సోమవారం వినాయక నిమజ్జనం వేడుకలు ఉండడంతో ఎన్సీపీ తరపున ప్రజలకు స్వాగతం పలుకుతూ ఆదివారం రాత్రి చౌరస్తాలో ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు గోలివాడ ప్రసన్నకుమార్ హోర్డింగ్ ఏర్పాటు చేశారు. కానీ, సోమవారం ఉదయం కల్లా ఎన్సీపీ ఫ్లెక్సీ మాయమై కాంగ్రెస్ పార్టీకి చెందిన ఫ్లెక్సీ వెలిసింది. దీంతో ఎన్సీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేశారు. తాము అనుమతి తీసుకుంటే కాంగ్రెస్ పార్టీ ఫ్లెక్సీ ఎలా ఉంటుందని సదరు ఏజెన్సీ దృష్టికి తీసుకవెళ్లారు. ఈ విషయమై కాంగ్రెస్ నాయకులను ఏజెన్సీ నిర్వాహకులు ప్రశ్నించగా తిరిగి బెదిరింపులకు గురి చేశారని వారు వాపోయారు. న్యాయం కోసం పోలీస్ అధికారులకు సమాచారం ఇస్తే.. తర్వాత మాట్లాడుదామని దాటవేశారని ఎన్సీపీ జిల్లా అధ్యక్షుడు ప్రసన్నకుమార్ పేర్కొన్నారు. ఈ మాత్రం దానికి హోర్డింగ్‌ల ఏర్పాటుకు అనుమతులు, టెండర్లు పిలవడం ఎందుకని, అనుమతుల కోసం తాము రూ.8వేలు ఏజెన్సీకి చెల్లించింది నష్టమేనా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ దౌర్జన్యంను ప్రజలంతా గమనిస్తున్నారని పేర్కొన్నారు. గోదావరిఖనిలో ప్రతిపక్ష పార్టీ అనేది ఉండొద్దనేది కాంగ్రెస్ ఉద్దేశమా అని ప్రశ్నించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఎన్సీపీ నాయకులు చెన్నూరి నాగరాజు, నాగుల శివకుమార్, మొలుగూరి మహేష్, ఎండీ ముజాహిద్, తాటిపల్లి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


ఎన్‌రోల్ మెంట్ పత్రాలను అందజేస్తున్న అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత నరేందర్‌రెడ్డి

## పట్టభద్రులు ఎన్‌రోల్ మెంట్‌కు ప్రాధాన్యమివ్వాలి

- అల్ఫోర్స్ అధినేత నరేందర్‌రెడ్డి

సుల్తానాబాద్, సెప్టెంబర్ 16 : పట్టభద్రుల ఎన్‌రోల్‌మెంట్‌కు ప్రాధాన్యమివ్వాలని ఎమ్మెల్సీ పోటీదారు, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్‌రెడ్డి కోరారు. సుల్తానాబాద్ అల్ఫోర్స్ పాఠశాలలో పట్టభద్రులకు సోమవారం ఎన్‌రోల్‌మెంట్ పత్రాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చినట్లే, పట్టభద్రులు, యువతకు ప్రాధాన్యమిస్తానని తెలిపారు. త్వరలో జరగబోయే కరీంనగర్, నిజామాబాద్, మెదక్, ఆదిలాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటును వేసి గెలిపించాలని కోరారు. నరేందర్ రెడ్డికి తమ మద్దతు ఉంటుందని సుల్తానాబాద్ పట్టభద్రులు నరేందర్‌రెడ్డికి హామీ ఇచ్చారు.

## వేతనాల్లో కోత వద్దు

రామగిరి, సెప్టెంబర్ 16: వరద బాధితుల కోసం సింగరేణి కార్మికుల వేతనాల నుంచి కోత విధించవద్దని ఓసీపీ-1 కార్మికులు కోరారు. ఈ మేరకు సోమవారం ప్రాజెక్టు అధికారులకు వినతి పత్రం అందజేశారు. గతంలో అనేక సార్లు తుపానులు వచ్చి నష్టం జరిగినప్పుడు ఉదార స్వభావంతో ఒకరోజు వేతనాలు ఇచ్చామని తెలిపారు. ప్రస్తుత పరిస్థితిలో ఇన్‌కం టాక్స్ రూపేణా 4 నెలల వేతనం ప్రభుత్వాలకు చెల్లిస్తూ ఆర్థికంగా బాధపడుతున్నామన్నారు. వరద బాధితులకు సాయం చేయడానికి తాము వ్యతిరేకం కాదని, కానీ యాజమాన్యం ఉద్యోగుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడాన్ని ఖండిస్తున్నట్లు తెలిపారు. అధికారులు పునరాలోచించాలని కోరారు.

## అదుపు తప్పిన ఫ్లైయాష్ బూడిద ట్యాంకర్

జ్యోతినగర్, సెప్టెంబర్ 16: రామగుండం ఎన్టీపీసీ టౌన్‌షిప్ బీటైపు గేట్ సమీపంలో రాజీవ్‌రహదారిపై సోమవారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఫ్లైయాష్ బూడిద ట్యాంకర్ అదుపు తప్పి ఎన్టీపీసీ టౌన్‌షిప్ ప్రహరీని ఢీకొంది. మంచిర్యాల జిల్లా జైపూర్ సింగరేణి పవర్ ప్లాంటు నుంచి ఫ్లైయాష్ బూడిద లోడ్‌తో హైదరాబాద్‌కు వెళ్తున్న ట్యాంకర్‌లారీ డివైడర్ మీదుగా సర్వీస్‌రోడ్‌కు దూసుకుపోయింది. పక్కనే ఉన్న విద్యుత్ స్తంభాన్ని, ఎన్టీపీసీ టౌన్‌షిప్ ప్రహరీని ఢీకొంది. ట్యాంకర్ ముందుభాగం, ప్రహరీ పాక్షికంగా దెబ్బతిన్నాయి. నాలుగు రోజుల క్రితం రామగుండం బీ పవర్‌హౌజ్ మూలమలుపు వద్ద హెచ్‌పీ గ్యాస్‌లోడ్ ట్యాంకర్‌లారీ అదుపుతప్పి బోల్తా పడింది. సంబంధిత అధికారులు నిబంధనలు అమలు చేయకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయని ఆరోపిస్తున్నారు.

## రాష్ట్ర కార్యదర్శిగా శంకర్

రామగిరి సెప్టెంబర్ 16 : ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శిగా సెంటినరీకాలనీకి చెందిన బత్తుల శంకర్‌ను నియమిస్తూ జాతీయ కోఆర్డినేటర్ ఎస్ వరుణ్ కుమార్, రాష్ట్ర అధ్యక్షుడు కడారం వినయ్ కుమార్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. తన నియామకానికి సహకరించిన ఆ సంఘం కేంద్రం, రాష్ట్రాల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సివిల్ ఇంజినీర్‌కు సన్మానం

రామగిరి, సెప్టెంబర్ 16: ఇంజనీర్స్ డేను పురస్కరించుకొని ఆర్జీ-3 ఏరియా సివిల్ ఇంజనీర్ రాజేంద్రప్రసాద్‌ను కాంట్రాక్టర్లు సోమవాం సన్మానించారు. కార్యక్రమంలో సివిల్ అధికారులు రామకృష్ణ, బెల్లం శ్రీనివాస్, రంజిత్, కాంట్రాక్టర్లు శ్రీనివాస్, కొమ్ము కుమార్, హైదర్, సంపత్, ఆకుల వెంకన్న పాల్గొన్నారు.